ప్రజాజ్యోతి
నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
మంగళవారం । 16 । ఏప్రిల్ । 2024
పేజీలు: 6

## మేరెడ్డి సురేందర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

4



## నేటి ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి

ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ, ఏప్రిల్ 15, ( ప్రజా జ్యోతి ): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించే పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశానికి నియోజకవర్గం నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నల్లగొండ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు ధ్యేయంగా ఏర్పాటు చేసే ఈ సన్నాహక సమావేశానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి లు పాల్గొననున్నట్లు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు ఎన్ఎస్పి క్యాంపు మైదానంలో నిర్వహించే సమావేశానికి కార్యకర్తలందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్, రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్,తమ్మడ బోయిన అర్జున్,బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## లోక సభ ఎన్నికలకు ఈ నెల 18 నుండి 25 వరకు

# నామినేషన్ ప్రక్రియ

### నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పక్షాలు పూర్తి సహకారం అందించాలి

రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్




నల్లగొండ ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి): లోక సభ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పక్షాలు పూర్తి సహకారం అందించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ కోరారు. సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నామినేషన్ల ప్రక్రియపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 18 నుండి నామినేషన్ల ప్రక్రియ మొదలవుతున్న నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ అంశాలపై ఆయన కూలం కుశంగా వివరించారు. లోక సభ ఎన్నికల సందర్భంగా ఈనెల 18 నుండి 25 వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని, 26 నామినేషన్ల పరిశీలన, 29 న ఉపసంహరణ ఉంటుందని వెల్లడించారు. నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి ఛాంబర్లో నామినేషన్ల ..మిగతా 2లో

## పులిచింతలకు మొదలైన ఇన్ ఫ్లో

చింతలపాలెం ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :- గత రెండు రోజులుగా ఎగువన కురుస్తున్న వర్షాలకు కృష్ణా నదికి నీటి ప్రవాహం కొనసాగుతుంది. దీంతో పులిచింతల ప్రాజెక్టులోకి చాలా రోజుల తర్వాత ఇన్ ఫ్లో మొదలైంది. గత కొన్ని రోజులుగా పులిచింతల ప్రాజెక్టులో ఉన్న నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దిగువకు విడుదల చేస్తుండడంతో ప్రాజెక్టులో నీరు డెడ్ స్టోరేజ్ కు చేరింది. సోమవారం సాయంత్రం ఎనిమిది గంటల వరకు వరకు ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 45.77



టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి నిల్వ 3.569 టీఎంసీలుగా ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులకు గాను ఇప్పటి వరకు నీటిమట్టం 119.02 అడుగులకు చేరింది. ఇన్ ఫ్లో 28,761 క్యూసెక్కులు, ప్రాజెక్టు గేట్ల ద్వారా 3274 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో నీరు ఐదు టీఎంసీ లకు చేరితే చింతలపాలెం లో ఉన్న లిఫ్టులు మళ్ళీ నడిచే అవకాశం ఉంది.

## దేశంలో మరోసారి రాబోయేది బీజేపీ ప్రభుత్వమే

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లాలి
కుటుంబ పార్టీలకు చరమగీతం పాడాలి
కోదాడలో నల్గొండ భాజపా ఎంపీ అభ్యర్థి సైదిరెడ్డి గడపగడపకు ప్రచారం

పార్లమెంటు ఎన్నికల్లో కుటుంబ పార్టీలకు ప్రజలు చరమగీతం పాడాలని నల్గొండ పార్లమెంటు అభ్యర్థి సైదిరెడ్డి అన్నారు.

2



## రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలి

**మిల్లర్లు ప్రభుత్వం సూచించిన విధంగా జాప్యం లేకుండా సీఎంఆర్ ధాన్యాన్ని ఇవ్వాలి**

**మిల్లర్లు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కే ధాన్యాన్ని కొనుగోలు చేయాలి, తక్కువ ధరకు కొనుగోలు చేసినట్లు దృష్టికి వస్తే చర్యలు**

**రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్**



నల్లగొండ ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి): యాసంగి ధాన్యం సేకరణ విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. సోమవారం తన చాంబర్లో రైస్ మిల్లర్లు, పౌరసరఫరాలు మార్కెటింగ్ తదితర అందిత శాఖల అధికారులతో యాసంగి ధాన్యం సేకరణపై సమీక్షించారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం మొత్తం వివరాలను సమీక్షించడమే కాకుండా, ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత రైతు ఖాతాలో తక్షణమే డబ్బులు జమ అయ్యే ప్రాసెస్ కు సంబంధించి అన్ని స్థాయిల్లో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ జాప్యం లేకుండా ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. మిల్లర్లు ప్రభుత్వం సూచించిన విధంగా జాప్యం లేకుండా సీఎంఆర్ ధాన్యాన్ని ఇవ్వాలన్నారు. ట్రక్ షీట్ తో పాటు, ఎఫ్ ఏ క్యూ రిపోర్టు కచ్చితంగా ఉండేలా ఏ ఈ ఓ లు చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ట్రక్ షీట్ తెప్పించుకొని సాధ్యమైనంత త్వరగా ట్యాబ్ లో అప్లోడ్ చేయాలని ఈ విషయంలో ఎవరు ఆలస్యం చేయొద్దన్నారు. తాలు విషయంలో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ధాన్యం రవాణాకు సంబంధించిన సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. మిల్లర్లు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, తక్కువ ధరకు కొనుగోలు చేసినట్లు దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉండాలని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా నీడ, త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద టార్పాలిన్లను రెడీగా ఉంచాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎస్ఓ వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ ఏడి శ్రీకాంత్, సివిల్ సప్లై డిఎం నాగేశ్వరరావు, డీ సివో, కిరణ్ కుమార్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



---



# నూతన పట్టు వస్త్రాలంకరణ

## మహోత్సవానికి హాజరైన మన్నెం రంజిత్ యాదవ్


పెద్దవూర ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి): యాదవ సంఘం నాయకులు బత్తుల తిరుపతయ్య,యాదవ్-యల్లమ్మ గార్ల కుమారులు (చరణ్ మరియు లోహిత్) ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరయ్యి చిన్నారులను ఆశీర్వదించిన,బిజెపి రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ వారితోపాటు నాగార్జునసాగర్ నియోజకవర్గ యాదవ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నడ్డి బాలరాజు యాదవ్, నడ్డి సత్యం యాదవ్, లింగంపల్లి మాజీ సర్పంచ్ నల్లమెట్టి కృష్ణయ్య, గర్నెకుంట మాజీ సర్పంచ్ నడ్డి లక్ష్మయ్య, నడ్డి నాగరాజ్, కుంటిగొర్ల రాజశేఖర్, బొడ్డు రాజు, రాయనబోయిన కోటేష్, యాదాల యాదయ్య, నడ్డి గోవింద్, కాంసాని నాగయ్య, ఐతబోయిన నారయ్య మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# లోక సభ ఎన్నికలకు ఈ నెల 18 నుండి 25 వరకు నామినేషన్ ప్రక్రియ

**మొదటి పేజీ తరువాయి...**

స్వీకరణ ఉంటుందని, ఉదయం 11 గంటలనుండి మధ్యాహ్న 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, మధ్యాహ్నం 3 తర్వాత నామినేషన్లు స్వీకరించడం జరగదని ఆయన స్పష్టం చేశారు. నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులు వారితోపాటు, అనుమతించే వ్యక్తులు, వాహనాలు, తదితర అంశాలను అదనపు కలెక్టర్ వివరించారు. నామినేషన్ వేయడానికి ముందే పోటీ చేసే అభ్యర్థి పేరు మీద ఏదైనా జాతీయ బ్యాంకులో ఎలక్షన్ ఎక్స్పెండిచర్ కోసం కొత్త ఖాతా తెరవాలని ఆయన తెలిపారు. నామినేషన్ల సందర్భంగా ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 12500 /- రూపాయలు, సాధారణ అభ్యర్థులు 25 వేల రూపాయలు సెక్యూరిటీ డిపాజిట్ చేయవలసి ఉంటుంది అన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాజకీయ పార్టీ ల ప్రతినిధులకు ఆయన అవగాహన కల్పించారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన అనంతరం అభ్యర్థుల ఖరారు తర్వాత ఎన్నికల ఖర్చుల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి, పాటించవలసిన నియమ నిబంధనలు, ప్రజా ప్రతినిధ్య చట్టం పై వివరంగా తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రచురించే కరపత్రాల విషయంలో ప్రజా ప్రతినిధ్య చట్టంలోని 127 -ఏ నిబంధనలు తప్పనిసరిగా పాటించవలసి ఉంటుందని తెలిపారు. లోక సభ ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు 95 లక్షల కు మించి ఖర్చు చేయకూడదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్పెషల్ కలెక్టర్ నటరాజ్, కాంగ్రెస్ పార్టీ నుండి అశోక్, టిఆర్ఎస్ అధికార ప్రతినిధి బక్క పిచ్చయ్య, బిజెపి నాయకులు పోతెపాక లింగస్వామి, సిపిఎం నుండి నర్సిరెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ జనరల్ సెక్రెటరీ యార శ్రీను తదితరులు హాజరయ్యారు.





# దేశంలో మరోసారి రాబోయేది బీజేపీ ప్రభుత్వమే

**కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లాలి.....**

**కుటుంబ పార్టీలకు చరమగీతం పాడాలి**

**కోదాడలో నల్గొండ భాజపా ఎంపీ అభ్యర్థి సైదిరెడ్డి గడపగడపకు ప్రచారం**

**పార్లమెంటు ఎన్నికల్లో కుటుంబ పార్టీలకు ప్రజలు చరమగీతం పాడాలని నల్గొండ పార్లమెంటు అభ్యర్థి సైదిరెడ్డి అన్నారు.**



కోదాడ టౌన్ ఏప్రిల్ 15 ( ప్రజా జ్యోతి): సోమవారం కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై, 23వ వార్డులో గడప,గడపకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంచుతూ రాబోవు ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. దేశ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని బిజెపి శ్రేణులు, కార్యకర్తలు ప్రతి గడపకు సంక్షేమ పథకాలను తీసుకువెళ్లి భాజపా గెలుపు కొరకు అహర్నిషలు కృషి చేయాలి అన్నారు. దేశంలో మరోసారి బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. అనంతరం వసంతపురం మాజీ సర్పంచ్ డాకు నాయక్ తో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులను బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కనగాల. నారాయణ, సీనియర్ నాయకురాలు నూనె. సులోచన, కో కన్వీనర్ బొలిశెట్టి. కృష్ణయ్య,వంగవీటి. శ్రీను,అక్కిరాజు. యశ్వంత్,అంజి యాదవ్, సాతూలూరి.హనుమంతరావు, యాద. రమేష్,పురుషోత్తం, మతిన్,మునగాల. శ్రీను,మండలాల పార్టీ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్, శ్రీను, నాయక్,వెంకటేశ్వర్లు, నరేష్,లక్ష్మణ్, లక్ష్మి, సత్యనారాయణతదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ వెంకటయ్య మృతి బాధాకరం

## అవయవ దానం చేసిన కుటుంబసభ్యులు అందరికీ ఆదర్శం

## దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్





కొండ మల్లేపల్లి ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జి అంబేద్కర్ వెంకటయ్య రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు.తలకు బలమైన గాయం కావడంతో ఎల్బీనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈ క్రమంలో డాక్టర్లు బ్రెయిన్ డెడ్ అయినట్టు నిర్ధారించారు.దీంతో ఆదివారం కుటుంబ సభ్యుల సహకారంతో అంబేద్కర్ వెంకటయ్య అవయవాలు దానం చేయడానికి ఒప్పుకున్నారు.రాత్రి నిమ్స్ ఆస్పత్రి వైద్యులు వెంకటయ్య లివర్, కిడ్నీ, గుండె, నేత్రాలు, ఊపిరితిత్తులను సేకరించారు. వాటిని మరో ఐదుగురికి ప్రాణం పోయడానికి శ్రీకారం చుట్టారు. వెంకటయ్య పార్దివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వెంకటయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వారి వెంట ఎమ్. ఏ సిరాజ్ ఖాన్, ఉట్కూరి వేమన్ రెడ్డి, దూదిపాల శ్రీధర్ రెడ్డి, ఎమ్. ఏ ఖైజర్ ఖాన్, పసునూరి యుగేంధర్ రెడ్డి , అందుగుల ముత్యాలు, గంధం సురేష్,అందుగుల లింగయ్య, వస్కుల బక్కలయ్య, ఏవీ రెడ్డి, కిన్నెర హరికృష్ణ,అంగిరేకుల నాగ భూషణం, రామావత్ లాలు నాయక్, మూడావత్ మంగ్యా నాయక్, రవి నాయక్,రామావత్ తుకారాం, రామావత్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ద్వాజ స్థంభం ప్రతిష్టాపన

చౌటుప్పల్ ఏప్రిల్ 15 ( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం లో గల శ్రీ సీత రామాంజనేయ స్వామి ఆలయంలో ధ్వజస్తంభం పునః ప్రతిష్టాపన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం అధ్యక్షులు దాచేపల్లి మనోహర్ గుప్త ఆధ్వర్యంలో సోమవారం అత్యంత వైభవంగా జరిగింది.సోమవారం ఉదయం నుంచే ఆలయంలో గణపతి పూజ, ప్రత్యేక హెూమం, పూజలు నిర్వహించారు. వేదపండితుల వేద మంత్రోచ్చరణల చేసిన ధ్వజ స్తంభాన్ని ప్రతిష్టింప చేశారు. ఆలయ ధర్మకర్తలు వరకాంతం సురేందర్ - అమృత లు ఎంపీటీసీ సురుగు రాజమ్మ లు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు సురేందర్ –అమృత,లకు శ్రీ సీతారామాంజనేయ స్వామి అధ్యక్షుడు దాచేపల్లి మనోహర్ గుప్తా ఘన స్వాగతం పలికారు. ద్వజస్తంభన ప్రతిష్టాపన కార్యక్రమాన్ని వీక్షించడానికి గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా వరకాంతం సురేందర్ రెడ్డి అమృత లు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానన్నారు.అనంతరం మనోహర్ గుప్త మాట్లాడుతూ సీతారామాంజనేయ స్వామి గర్భగుడి పునర్నిర్మాణముకు, నూతనంగా నిర్మించిన హనుమంతుని గుడి నిర్మాణముకు ఆర్థికంగా సహకరించిన పరకాంతం సురేందర్ రెడ్డి అమృతములకు, ధ్వజస్తంభం దాత నాగారం అనంత రాజన్ లకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం ఎంపీటీసీ సురుగు రాజమ్మ,శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ దాచేపల్లి మనోహర్ గుప్త, గౌరవ సలహాదారులు సురుగు శ్రీనివాస్ గౌడ్, జక్క యది రెడ్డి, ఉపాధ్యక్షుడు బొమ్మ రాములు, కోశాధికారి దోనూరి వెంకట్ రామ్ రెడ్డి, సహాయ కోశాధికారి జక్క రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి డబ్బికర్ ఈశ్వర్, సంస్కృతిక కార్యదర్శి బొమ్మ తిరుమల్, ఉత్సవ కమిటీ గౌర సలహాదారులు పందుల నగేష్ గౌడ్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బోడిగే మల్లేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి రసాల జంగయ్య, సురుగు మల్లేష్ గౌడ్,అత్తపురం వెంకట్ రెడ్డి, బొమ్మ మైసయ్య, సూర్కంటి మోహన్ రెడ్డి, పన్నాల రాజు రెడ్డి, రెవెల్లి సత్యనారాణ, సిలివేరు రమేష్ వడ్డేపల్లి బుచ్చయ్య, బిట్టు రాము, మెరుగు సాయి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామ భక్త నూతన కమిటీ ఆధ్వర్యంలో రాములోరి గుడి పనులు పున ప్రారంభం



తిరుమలగిరి ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మండలం తొండ గ్రామంలోని పురాతనమైన శ్రీ రాములవారి గుడి గత 20 సంవత్సరాలుగా అన్యక్రాంతమై భూస్వాముల స్వార్ధానికి శిథిలమై ఉన్నటువంటి గుడిని గ్రామ ప్రజలు చైతన్యవంతమై గుడిని అన్యకాంతమైన భూమిని కాపాడడం కోసం ఒక కమిటీగా ఏర్పడి గుడికి పూర్వ వైభవం తేవడానికి సోమవారం రోజున 17వ తారీఖున జరిగే శ్రీరామనవమి పండుగ సందర్భంగా గుడి పనులకు శ్రీకారం చుట్టారు ఈ కార్యక్రమంలో వేల్పుల వెంకటయ్య, భూతం రవి, పోరెల్ల లక్ష్మయ్య, ఓడపల్లి వెంకన్న, వేల్పుల బంగారు రాజు చిత్తలూరి రాజు, ఎల్లంల బాలరాజు, బైరెడ్డి ఎసురెడ్డి, గొలుసుల మల్లయ్య, వేల్పుల నరసయ్య, పాక ఉపేందర్,ఎర్రగట్టు లింగన్న, నీరేటి ప్రవీణ్, వేల్పుల శ్రీనివాస్, ఎల్లంలా మహేష్, ఎల్లంలా శ్రీశైలం, వెలుగొండ యాదగిరి, గోల్కొండ సైదులు, పల్లెర్ల బిక్షం, నాగులు గాని హరీష్, నాగుల గాని వెంకన్న,మోహన్ రావు కరెంట్ రవి,గ్రామ ప్రజలు యువత తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పథకాలు చూసి ఆకర్షితులై పార్టీలో చేరిక

### గుర్రంపోడు ఎంపీపీకి కండువా కప్పి ఆహ్వానించిన డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్



మిర్యాలగూడ, ఏప్రిల్ 15, ( ప్రజా జ్యోతి ): కాంగ్రెస్ పార్టీ రాష్ట్రం లో అమలు చేస్తున్న 6 గ్యారంటీల పథకాలు చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు వెల్లువెత్తుతున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో గుర్రంపోడు ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం తో శంకర్ నాయక్ కండువా కప్పి ఆయన ను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పట్ల ప్రజలందరూ కూడా చాలా సంతృప్తిగా ఉన్నారని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించడం కోసం తమ వంతుగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీని అందరం కలిసి మెలిసి పనిచేసి పార్టీని భారీ మెజార్టీ తీసుకొస్తామని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్,మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, గుర్రంపోడు మండల పార్టీ అధ్యక్షుడు సర్వయ్య, సీనియర్ నాయకులు రంగినేని నరసింహారావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజేషన్ సెక్రటరీ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జగదీశ్వర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జగదీశ్వర్ రెడ్డి, రాధాకృష్ణ పంతులు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గణేష్ నాయక్,కుక్కల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### నూతన కమిటీ ప్రమాణస్వీకారం

### ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్




భూదాన్ పోచంపల్లి, ఎప్రిల్ 15 (ప్రజాజ్యోతి): భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఇమ్రాన్ డిమాండ్ చేశారు. పోచంపల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని తాపీ సంఘం భవనంలో ఈ నెల 5వ తేదీన జరిగిన ఎన్నికలలో విజయం సాధించిన నూతన కమిటీ అధ్యక్షులు చేరాల లింగయ్య ఉపాధ్యక్షులు దేవిగారి బాలయ్య ప్రధాన కార్యదర్శి కొత్త నరేష్ సహాయ కార్యదర్శి రామచర్ల సందయ్య కోశాధికారి పోతగళ్ల బాలరాజు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, పెద్దల యాదయ్య భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## బీజేపీ ప్రచార రథంని ప్రారంభించిన తల్లోజు ఆచారి

### తాటికొల్ గ్రామంలో బీజేపీ ప్రచారా హెూరు

దేవరకొండ, ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి ): దేవరకొండ మండల పార్టీ అధ్యక్షులు పబ్బు సైదులు గౌడు ఆధ్వర్యంలో తాటికోలు గ్రామంలో నిర్వహించిన బీజేపీ ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి హాజరై ప్రచారాన్ని ప్రారంభించటం జరిగింది. బూతు స్థాయిలో పార్టీని పటిష్టం చేసి ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్, ఇసి బార్ ఛార్సొ పార్ అనే నినాదాన్ని ప్రజల వద్దకు తీసుకుపోయి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించి 400 సీట్లు గెలిచే లక్ష్యంగా పనిచేయాలన్నారు.నల్గొండ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైది రెడ్డి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించి నల్గొండ గడ్డపైన కమలం జండా ఎగురవేయాలని అందుకోసం బూత్ స్థాయి నుండి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని కోరారు.దేశం కోసం మోడీ మోడీ కోసం మనం అనే నినాదంతో పని చేసి రాష్ట్రము లో అన్ని పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకోవాలని అదేవిదంగా 2047 సంవత్సరం వరకు మన దేశం ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంచేవిదంగా మన అందరం పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఎటి . కృష్ణ , సాదు రామకృష్ణ, జూలూరు ధనరాజ్ గౌడు బాలనారి, ముత్యాలు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు..





## అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ



హుజూర్ నగర్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి): అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అంగన్వాడి స్కూల్లో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు కోల్లపూడి యోహానన్ మాట్లాడుతూ తిలక్ నగర్ కాలనీ లో ఐదు సంవత్సరాల క్రితం అంబేద్కర్ విగ్రహం నిర్మాణం చేయడం జరిగిందని, ఆయన ఆశయ సాధనకై బాటలు వేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఇట్టిమల్ల రేణుక, కోల్లపూడి దయాకర్, కోలపూడి కళ్యాణ్, మామిడి ఇమ్మానుయేలు. కుడితొట్టి ఇర్మియ. కోలపూడి ఏసురత్నం. కోల్లపూడి డేవిడ్. ఆకుల రాము. మామిడి అశోక్. మామిడి బెంజిమెన్. కోల్లపూడి జాన్ వెస్లీ. మామిడి రాజేష్. కోల్లపూడి ఇస్సాక్. కోల్లపూడి షద్రక్. దగ్గుబాటి పేతురు. మామిడి ఇశ్రాయేలు. కుడితొట్టి అబ్రహం. మామిడి అనిల్. మనోజ్. బిట్టు. మహిళలు. ఆర్ది భారతమ్మ. కోల్లపూడి పద్మ. మామిడి నీలమ్మ. మామిడి కాంతమ్మ. మామిడి పద్మ. కోల్లపూడి జ్యోతి కుమారి. మామిడి కుమారి. కుడితొట్టి వినోద. కోల్లపూడి శ్రీవిద్య. కులుకులపల్లి సుబ్బు. జ్ఞానమ్మ. బయమ్మ. సురేఖ. జీవమ్మ పాల్గొన్నారు.

## ధాన్యం తూకంలో అవకతవకలు నివారించాలి

**జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి**

**కలెక్టర్ కార్యాలయంలో వినతి**

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల ధాన్యం తూకం వేయుటలో జరుగుతున్న అవకతవకలను నివారించి రైతులకు న్యాయం చేయాలని జిల్లా కిసాన్ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు మర్రి నరసింహారెడ్డి అన్నారు. యాదాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలులో బస్తాకు 40 కిలోల 600 గ్రాముల తూకం వేయాల్సి ఉండగా కొనుగోలు సిబ్బంది 41 కిలోల 100 గ్రాముల తూకం వేసి రైతులకు నష్టం చేస్తున్నారు. ధాన్యం సేకరణలో గ్రేడులవారుగా గుర్తించి సేకరించాల్సి ఉండగా భూదాన్ పోచంపల్లి మండలంలోని కొన్ని ప్రాంతాలలో మొత్తం ధాన్యాన్ని బి గ్రేడ్గా గుర్తించి కొనుగోలు సేకరణ చేయడంతో రైతులకు ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరలో తక్కువై నష్టపోతున్నారు. గతంలో ఈ విధంగానే ధాన్యం సేకరణ చేపట్టి రైతులకు నష్టం చేసినారు. ప్రస్తుతం కూడా అదే విధంగా కొనుగోలు చేస్తున్నారు కావున అధికారులు వెంటనే స్పందించి కొనుగోలు సిబ్బందిపై చర్యలు తీసుకొని రైతులకు నష్టం వాటిల్లకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని ధాన్యం తూకా విషయం జరుగుతున్న అవకతవకలను సరిచేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు.



# మేరెడ్డి సురేందర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**





నిడమనూరు, ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి): మారుపాక మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మేరెడ్డి సురేందర్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం మృతి చెందిన సురేందర్ రెడ్డి అంత్యక్రియలు ఆయన స్వస్థలం నిడమనూరు మండలం మారుపాక గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి భౌతిక కాయం పై పూలమాలలు వేసి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాజీ సిఎల్పీ నాయకుడు కుందూరు జానారెడ్డిలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయనకు ముగ్గురు కుమారులు జన్మించారు. ఆయన రెండు పర్యాయాలుగా మారుపాక గ్రామ సర్పంచ్ గా, ఒక సారి ఎంపీటీసీగా, ఒకసారి ఊట్కూర్ సింగిల్ విండో చైర్మన్ గా వ్యవహరించారు. విదేశాల్లో ఉన్న ఇద్దరు కుమారులు రాగానే సోమవారం ఆయన స్వగ్రామంలో నిడమనూరు మండలం మారుపాక గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఆయన పెద్ద కుమారుడు మాజీ ఎంపీటీసీ మేరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. మేరెడ్డిసురేందర్ రెడ్డి కుమారులు మాజీ ఎంపిటిసి మేరెడ్డి వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సుజయ్ కుమార్ రెడ్డిలను పరామర్శించారు. అనంతరం మేరెడ్డి సురేందర్ రెడ్డి మృతదేహం పై మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి నివాళు లర్పించారు. అదేవిధంగా రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యుడు నల్లమోతు భాస్కరరావు, మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి హృదయం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంత్యక్రియల్లో నిడమనూరు జెడ్పిటిసి నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి , వైస్ ఎంపీపీ బైరెడ్డి వెంకట్ రెడ్డి మాజీఎంపీపీ అంకతి వెంకటరమణ, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేరెడ్డివెంకట రాహుల్ , పసుపులేటి సైదయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు యడవల్లి వల్లభ రెడ్డి, విక్రమ్ రెడ్డి, నిడమనూరు సింగిల్ విండో వైస్ చైర్మన్ సురుగురు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం ,టిపిసిసి డెలిగేట్ సభ్యుడు ముంగి శివమరయ్య, కొండా శ్రీనివాస్ రెడ్డి, మేరెడ్డి వెంకటరమణ, మారుపాక ఎంపీటీసీ సురుగురు చంద్రశేఖర్, నర్సింగ్ కృష్ణయ్య, విజయ్ గౌడ్, చెరక శ్రీను, మహేష్, జీవన్ రావు, తదితరులు, పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర దేవాలయం నూతన పాలకమండలి ఎన్నిక,ప్రమాణ స్వీకారం

మిర్యాలగూడ, ఏప్రిల్ 15, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని చైతన్య నగర్ లో కొలువై ఉన్న ఉమామహేశ్వర స్వామి దేవాలయం నూతన పాలకమండలిని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా శర్విరాల నరసింహారావు, పానుబోతు చత్రపతి నాయక్,కోశాధికారిగా సింగు రాంబాబు, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కూన్ రెడ్డి నాగేందర్ రెడ్డిలను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. ఎలక్షన్ అధికారులుగా బంటు శ్రీనివాస్, గుణగంటి శ్రీనివాసులు వ్యవహరించగా నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం పాతపాలక మండలి సభ్యులతో పాటు నూతన పాలకమండలి సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూన గోపాలకృష్ణ, మిరియాల కేశవులు, మేడిశెట్టి నర సింహ, రాజిరెడ్డి, సుధాకర్, ఆంజనేయులు, సైదులు, ఆలయ పూజారి సర్వేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.



## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య



గరిడేపల్లి ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి): జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని లక్ష్మి పురం గ్రామంలో జరిగింది. స్థానిక ఎస్ఐ ఈట సైదులు తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మీపురం గ్రామానికి చెందిన జాల శ్రీరాములు(48) గత రెండు సంవత్సరాలుగా అనారోగ్యంతో భాధ పడుతున్నాడని,రెండు సంవత్సరాల నుంచి తన ఆరోగ్యం నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఇంటిలో ఎవరు లేని సమయంలో మోనో క్రోటో పాస్ పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో వెల్లాడన్నారు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు మృతున్ని హుజూర్ నగర్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ మరణించినాడని తెలిపారు. మృతుని భార్య జాల జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు జరపడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. కాగా మృతునికి ఒక కుమారుడు,కుమార్తె కలరు.

## మండల సమగ్ర అభివృద్ధికి కృషి: ఎంపీపీ

**చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య**



చిలుకూరు : ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి) : మండల సమగ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం నుండి వచ్చే నిధులతో ప్రాధాన్యత ప్రకారం అభివృద్ధి పనులు చేయనున్నట్లుగా తెలిపారు. గ్రామాల్లో ఎక్కడ మచిలీటి సమస్య లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ నీళ్లు వచ్చేలా చూడాలని సూచించారు. మండల సర్వసభ్య సమావేశంలో భాగంగా మండల స్థాయి అధికారులు తమ నివేదికలను చదివినారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని జెడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు ఆర్టీసీ అధికారులను కోరారు. సీతారాంపురం నుండి నారాయణపురం వరకు బీటీ రోడ్డు రెన్యువల్కు నిధులు మంజూరు అయిన నేటి వరకు పనులు ప్రారంభించలేదని తక్షణమే పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జడ్పీ కో ఆప్షన్ సభ్యులు జానీమియా పంచాయతీరాజ్ అధికారి లక్ష్మారెడ్డి ని కోరారు. సమావేశం అనంతరం చిలుకూరు గ్రామ శివారులోని శివరాత్రి నగర్ లో మంచినీటి సమస్య ఉన్నదని తమ సమస్యను పరిష్కారం చేయాలని వారు ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్యను కోరారు. మిషన్ భగీరథ ట్యాంక్ నుండి పైప్ లైన్ ఏర్పాటుచేసి రెండు రోజుల్లో మంచినీటి సమస్యను పరిష్కారం చేస్తామని ఎంపీపీ హామీ ఇవ్వడంతో వారు వెళ్ళిపోయినారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జడ్పిటిసి బోలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు జానీ మియా, తహసిల్దార్ ధ్రువ కుమార్, ఎంపీడీవో గిరిబాబు, పీఆర్ ఏఈ లక్ష్మారెడ్డి, మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతి,సంక్షేమమే సిపిఎం పార్టీ లక్ష్యం

**నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న నన్ను ఎంపీగా గెలిపించండి**

**ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్**




తుంగతుర్తి ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి): పేదల అభ్యున్నతి, సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేస్తూ సమస్యల పరిష్కారంలో అవగాహన ఉన్న తనను గెలిపిస్తే పార్లమెంటులో ప్రజా గొంతుక అవుతానని భువనగిరి పార్లమెంట్ సిపిఐ ఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ అన్నారు.సోమవారం తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు తుంగతుర్తి గడ్డ తెలంగాణ సాయుధ పోరాటాలకు కేంద్ర బిందువు అని,రజాకార్లను గడగడలాడించిన ప్రాంతమని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేసేది ఒక కమ్యూనిస్టు లేనని కమ్యూనిస్టులకు పదవులు అంటే పోరాట ఆయుధమని మిగతా బూర్జు పార్టీలకు ఆభరణాలని అన్నారు. భువనగిరి నియోజకవర్గ పరిధిలో ఇరిగేషన్ సమస్య కీలకంగా ఉందని, పూర్తిగా సమస్యల వలయంలో ఉందన్నారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం త్రాగు సాగునీరు విద్య వైద్యంలో గత పాలకుల నిర్లక్ష్యం వల్ల చాలా వెనుకబడి ఉందని అన్నారు. గతంలో మల్లు స్వరాజ్యం ఎమ్మెల్యేగా ఉన్న సందర్భంలో తుంగతుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని నేటి వరకు డిగ్రీ కళాశాలకు మోక్షం లేదన్నారు. ఈ ప్రాంత పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందని ద్రాక్ష లాగా మారిందని ఈ ప్రాంత ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు కమ్యూనిస్టులదే అన్నారు. ప్రధాన పార్టీల నాయకులు డబ్బు సంచులతో ఎన్నికల బరిలో నిలిచారే తప్ప కనీసం పార్లమెంటు సరిహద్దులు కూడా తెలియదు అని ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న తనను గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. వందరోజుల కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాల కాలంలో ఎన్నో హామీలు ఇచ్చి అన్నింటిని పూర్తిగా విస్మరించడం జరిగిందని రుద్రమ చెరువును వెంపటి చెరువును రిజర్వాయర్ చేస్తానని చేయలేదన్నారు.అంతకుముందు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి మాట్లాడుతూ... భువనగిరి పార్లమెంట్ సిపిఐ ఎం పార్టీ ఎంపీ అభ్యర్థిగా విద్యార్థి సంఘం నుండి నేటి వరకు ప్రజా సమస్యలపై పోరాడే ఎండి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.యువతి యువకుల కార్మికుల రైతుల పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి జహంగీర్ అన్నారు.ఎస్ఎఫ్ఐ ఉద్యమం నుండి నేటి వరకు 35 సంవత్సరాలుగా పేద ప్రజల అభ్యున్నతి కోసం వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న వ్యక్తి జహంగీర్ అన్నారు. కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని అందుకే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి జహంగీర్ గెలుపు కోసం నియోజకవర్గ ప్రజలంతా ఆదరించి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేయాలని సూచించారు. తుంగతుర్తి నియోజకవర్గం భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన గడ్డ రాజకీయ చైతన్యం కలిగిన ప్రజలు కావున సిపిఎం పార్టీ అభ్యర్థిని ఆదరించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఎన్నో హామీలను ఇచ్చి అమలు చేయలేదని రెండు లక్షల ఉద్యోగాలని ప్రతి వ్యక్తి యొక్క ఖాతాలో 15 లక్షల రూపాయలు వేస్తామని ఏ ఒక్క హామీ అమలు చేయలేదని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పి పేద ప్రజలపై అధిక భారాలు మోపుతోందని అన్నారు. ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, మట్టి పెల్లి సైదులు, చేరుకు యాకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం, జాజిరెడ్డిగూడెం మండల కార్యదర్శి వజ్జే శ్రీనివాస్, నాయకులు జాజుగల్ల ముత్తయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కేంద్ర బలగాల కవాతు

**లోక్ సభ ఎన్నికలనేపద్యంలో విస్తృత తనిఖీలు.యస్.ఐ అజయ్ కుమార్.**

నడిగూడెం ,ఏప్రిల్ 15 ,ప్రజా జ్యోతి: తెలంగాణలో జరిగే లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహులే హెగ్డే ఆదేశాల ప్రకారం మండల కేంద్రంతో పాటు, సున్నితమైన, అత్యంత సమస్యాత్మక గ్రామాలైన చాకిరాల, తెల్లబెల్లి రామాపురం, ఈకే పేట తండా, త్రీపురవరం, గ్రామాల్లో సోమవారం రోజున రోజునకేంద్రసాయుధబలగాలుకవాతునిర్వహించారు. సమస్యాత్మక గ్రామాలలో ప్రధాన చౌరస్తా తో పాటు ,ప్రధాన వీధులలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఎన్నికలలో నేరాల నివారణకు,ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలంతా సహకరించాలన్నారు. ప్రజలు భయభ్రాంతులకు గురి కాకుండా స్వేచ్ఛ, స్వాతంత్రాలతో ప్రశాంతమైన వాతావరణంలో శాంతియుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భరోసా ఇచ్చేందుకు కేంద్ర బలగాల కవాతు నిర్వహిస్తున్నట్లుగా యస్ . ఐ.అజయ్ కుమార్ తెలిపారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేకుండా 50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకువెళ్తే సీజ్ చేస్తామని, అదేవిధంగా గ్రామాల్లో మద్యం షాపులపై తనిఖీలు నిర్వహిస్తున్నామని, అక్రమ మద్యం తరలిస్తే కేసులు నమోదు చేస్తామని, గ్రామాల్లో ఎలక్షన్ కోడ్ ముగిసే దాకా యువత గుంపులు గుంపులుగా తిరగవద్దని ప్రజలకు సూచించారు.



## జగదీష్ రెడ్డి ఒక జోకర్.... కెసిఆర్ కింద బ్రోకర్

**జగదీశ్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోకపోతే..... తీవ్ర పరిణామాలు - డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్**



మిర్యాలగూడ, ఏప్రిల్ 15, ( ప్రజా జ్యోతి ): స్థాయికి మించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లపై అవాకులు చెవాకులు పేలుతున్న మాజీ మంత్రి గుంట కండ్ల జగదీష్ రెడ్డి ఒక జోకర్ అని, కెసిఆర్ కింద పనిచేసే ఒక బ్రోకర్ అని, నోరు అదుపులో పెట్టుకోపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్ హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగదీష్ రెడ్డి భువనగిరి సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు రండులు, ఏమి పీకలేరని, జిల్లా మంత్రులు కుక్కల్లా మొరుగుతున్నారంటూ పరుష పదజాలం ఉపయోగిస్తూ స్థాయికి మించి అసభ్యకరంగా మాట్లాడుతున్నారని అన్నారు.తెలంగాణ సాధన కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన చరిత్ర మంత్రి కోమటిరెడ్డిదని,కెసిఆర్ లాగా దొంగ దీక్షలతో ప్రజలను మభ్యపెట్టలేదని ఎద్దేవా చేశారు.ఉప్పల్ లో చిన్న వాటర్ ప్లాంట్ నడిపిన జగదీశ్వర్ రెడ్డి కి మొయినాబాదులో 80 ఎకరాల పొలం,5 ఎకరాల బంగ్లా ఎట్లా వచ్చిందని ప్రశ్నించారు. రైతుల మీద కపట ప్రేమ చూపిస్తున్న బి ఆర్ఎస్ నాయకులు వారి పాలనలో ఒక నల్లగొండ జిల్లాలోనే 1102 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ప్రభుత్వ రికార్డులే తెలుపుతున్నాయి అన్నారు.ఇప్పటికే బి ఆర్ఎస్ అధినేత కేసిఆర్ బిడ్డ లిక్కర్ స్కాంలో జైలు పాలు అయిందని, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కెసిఆర్,యాదాద్రి పవర్ ప్లాంట్ లో జరిగిన వేలకోట్ల రూపాయల అక్రమాలను త్వరలోనే వెలుగులోకి తీసుకువస్తే జగదీశ్వర్ రెడ్డి జైలు పాలు కాక తప్పదని అన్నారు. మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, మంత్రులపై ఇష్టారాజ్యంగా మాట్లాడితే ప్రజలు తరిమి కొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్,ఆనంద్,గణేష్ తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

గరిడేపల్లి ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి): 33/11 కె.వి కీతవారిగూడెం సబ్ స్టేషన్ లో గల రాయినిగూడెం ఫీడర్ పరిధిలో మంగళవారం మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని గరిడేపల్లి ఏఈ రావిరాల నగేష్ అన్నారు. సోమవారం గరిడేపల్లి మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాయినిగూడెం ఫీడర్ పరిధిలోని లైన్ల కింద ఉన్న చెట్ల కొమ్మల పెరిగి విద్యుత్ తీగలకు తగిలి విద్యుత్ షాక్ కి గురి అయ్యే ప్రమాదం ఉన్నందున చెట్లను తొలగించడం జరిగుతుందని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ సహకరించాలని వినియోగదారులను కోరారు.

## మోడల్ స్కూల్‌ని సందర్శించిన జాయింట్ డైరెక్టర్

గరిడేపల్లి ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి): విద్యార్థుల అభివృద్ధి, మనోవికాసం పై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని జాయింట్ డైరెక్టర్ ఉషారాణి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో గల మోడల్ స్కూల్ ని అసిస్టెంట్ డైరెక్టర్ ప్రవీణ్ తో కలిసి సందర్శించారు విద్యార్థులను అన్ని రంగాలలో ముందుంచాలని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాద్యాయ బృందం తో కలిసి ఎస్ ఏ -2 పరీక్షల కై విద్యార్థుల ప్రగతి, వారి యొక్క అధ్యయన ఫలితాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా ఎస్ ఏ -2 పరీక్షల పై ఉపాద్యాయులు ప్రిపరేషన్, ఉపాద్యాయులు పాటించవలసిన అకాడమిక్ స్థాయి లను అడి



గి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం.చత్రు నాయక్, పాఠశాల ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి, ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన 60 బస్తాల పిడిఎస్ బియ్యం పట్టివేత



మిర్యాలగూడ, ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ మండలంలోని లావుడి తండాలో ఓ ఇంట్లో అక్రమంగా నిలువచేసిన 60 బస్తాల ప్రజా పంపిణీ(పిడి ఎస్ )బియ్యాన్ని పట్టుకున్నట్లు రూరల్ ఎస్సై నరేష్ నరేష్ కుమార్ సోమవారం తెలిపారు. లావుడి తండాకు చెందిన లావుడి శంకర్ అనే వ్యక్తి అదే గ్రామంలోని లావుడి మీరా కు చెందిన ఇంటిని అద్దెకి తీసుకొని గత కొంతకాలంగా రేషన్ కార్డు లబ్ధిదారుల నుండి పిడిఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఎక్కువ ధరకు విక్రయిస్తూ అక్రమ దందా చేపట్టాడని, దానిలో భాగంగా ఇంటిలో అక్రమంగా 60 తెల్ల బస్తాలలో సుమారు 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని నిల్వ చేయడంతో పక్కా సమాచారం తెలుసుకున్న రూరల్ పోలీసులు, సివిల్ సప్లై అధికారులు సంయుక్తంగా దాడి చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. సివిల్ సప్లై ఆర్ ఐ సురేందర్ సింగ్ పంచనామా నిర్వహించి, ఫిర్యాదు చేయడంతో నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.



## దూది వెంకటపురంలో సత్యసాయి భజన వార్షికోత్సవ వేడుకలు



రాజాపేట, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి): రాజాపేట మండలంలోని దూది వెంకటాపురం గ్రామంలో సత్యసాయి భజన మండలి వార్షికోత్సవ వేడుకలు సోమవారం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నమిల దూది వెంకటాపురం ఇతర గ్రామాల సత్యసాయి సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు. పల్లకి సేవ, భజన ప్రత్యేక పూజలు ఇతర కార్యక్రమాల్లో పాల్గొని భట్టి శ్రద్ధలతో నిర్వహించారు తీర్థ ప్రసాద వితరణ నారాయణ సేవా కార్యక్రమాలు కొనసాగాయి.

## ధాన్యపు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు వసతులు ఏర్పటు చేయాలి

### సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ రావు



మోతె ఏప్రిల్15( ప్రజాజ్యోతి ): మండల కేంద్రంలోని వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆర్డీఓ వేణుమాధవ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం రైతులకు సహకరిస్తూ వసతులు ఏర్పరచాలని నిష్పక్షపాతంగా కంటాలు నిర్వహించాలని లారీల్లో పరిమితికి మించి బస్తాలు వేయొద్దని స్థానిక ఐకెపి నిర్వహకులకు అధికారులకు చెప్పారు...ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సంఘమిత్ర, ఇంచార్జ్ ఎంపిడిఓ హరిసింగ్ నాయక్, , ఎపియం వెంకయ్య, ఏ ఓ అరుణ,ఆర్ ఐ మన్సూర్ అలీ , తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలకు ఐరన్ గ్రిల్ గేట్ల బహుకరణ

రాజాపేట, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి): రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1969 - 70 ఎస్ఎస్సి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు, వారి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో తీసుకున్న నిర్ణయం మేరకు , మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతుల రక్షణ కొరకు తరగతి గదులకు రూ “ 20,000 విలువైన ఐరన్ గిల్ గ్రిల్ గేట్లను ఏర్పాటు చేశారని ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం విలేకరులకు వివరాలు చెప్పారు. ఇట్టి విరాళా నికి కృషిచేసిన ఆ బ్యాచ్ విద్యార్థి విశ్రాంత మండల విద్యాధికారి బల్ల దామోదర్ కి మరియు ఆ బ్యాచ్ విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యా యులు బూరుగు మహేందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఏఐసీసీ నేత కేసి వేణుగోపాల్ ఆదేశంతో...

### బిఆర్ఎస్ ను మరింత బలహీనం చేసే దిశగా అడుగులు..
### త్వరలో మునుగోడులో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి..
### ఎంపీ ఎన్నికలకు ముందు వస్తేనే ...స్థానిక సంస్థల్లో అవకాశాలు...
### భువనగిరి ఎంపీ సీటు గెలుపే లక్ష్యంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముందుకు..

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి) : పార్లమెంట్ ఎన్నికలకు ముందు మునుగోడు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ గండిపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. త్వరలో నియోజకవర్గ వ్యాప్తంగా ద్వితీయ శ్రేణి నాయకులు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లుగా తెలుస్తుంది. పార్లమెంట్ ఎన్నికల్లో తప్పనిసరి గెలవాలని ఏఐసీసీ సెక్రెటరీ కేసి వేణుగోపాల్ కాంగ్రెస్ నాయకులను ఆదివారం రోజు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఆదేశించిన సంగతి తెలిసిందే. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో తప్పనిసరిగా చేర్చుకోవాలని ఆదేశించారు. అందులో రాష్ట్రంలో అధికారం కోల్పోయి అస్తవ్యస్తంగా మారిన బిఆర్ఎస్ పార్టీ ని మరింత బలహీనంగా మార్చాలని ఆదేశించారు. అందులో భాగంగా మునుగోడు నియోజకవర్గం లో త్వరలోనే మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సింగిల్ విండో చైర్మన్లు, కార్యకర్తలను పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించనున్నట్లు తెలుస్తుంది. పార్లమెంటు ఎన్నికల అనంతరం స్థానిక సంస్థలకు ఎన్నికల నిర్వహిస్తామని ఇటీవలనే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థులను 14 మందిని గెలిపించాలని కంకణం కట్టుకొని ప్రచారం కొనసాగిస్తున్నది. పార్లమెంటు ఎన్నికలకు ముందు ద్వితీయ శ్రేణి నాయకులను కార్యకర్తలను కాంగ్రెస్ లోకి చేర్చుకొని పార్టీని మరింత బలోపేతం చేయాలని మునుగోడు ఎమ్మెల్యే, భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పట్టుదలతో ఉన్నట్లుగా తెలిసింది. భువనగిరి పార్లమెంటు పరిధిలోని పలు నియోజకవర్గాలలో రాజగోపాల్ రెడ్డి సభలు సమావేశాలు పెట్టి చావల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మండలాలలో ఎక్కడికక్కడ ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి చేర్పించుకొని పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టుదలతో ఉన్నారు. ఎన్నికలకు ముందు వచ్చిన ద్వితీయ శ్రేణి నాయకులకు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలుగా, సర్పంచులుగా ,జడ్పిటిసిలుగా అవకాశాలను కల్పిస్తామని హామీలు సైతం ఇవ్వబోతున్నట్లుగా తెలుస్తుంది. ఎన్నికల అనంతరం వచ్చే అవకాశాలను దృష్టిలో పెట్టుకుని బిఆర్ఎస్ తో పాటు ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు వచ్చే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తుంది. సంస్థాన్ నారాయణపురం మండలంలోని పలువురు బిఆర్ఎస్ పార్టీ కి చెందిన మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మరో సింగిల్ విండో చైర్మన్ తదితరులు త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లుగా తెలుస్తుంది.

## జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మార్త వెంకటేష్



రాజపేట, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి): రాజపేట మండల కేంద్రానికి చెందిన మార్త వెంకటేశం యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన ఎన్నికల్లో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారిగా కొనసాగుతున్న ఆయనను అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. రాజపేట శ్రీ మణికంఠ రైస్ మిల్ మేనేజింగ్ పార్టనర్ గా, రాజాపేట కన్యకా పరమేశ్వరి బిన్నీ రైస్ మిల్ ఫౌండేషన్ పార్టనర్, శ్రీ కన్యకా పరమేశ్వరి పారాబైల్డ్ రైస్ మిల్ కునూరు మేనేజింగ్ పార్టనర్ గా ఆయన కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, రాజపేట మండల ఆర్యవైశ్యులు, ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ధి లింగం, యువజన విభాగం అధ్యక్షులు నంగునూరు రాజు , శ్రీ రామకృష్ణ మందిరం ఆలయ ట్రస్ట్ సభ్యులు అభివృద్ధి సేవా సమితి సభ్యులు హర్షం వ్యక్తం చేసి మార్త వెంకటేశను అభినందించారు. సోషల్ మీడియా ద్వారా అన్ని పార్టీల నాయకులు పలువురు అభినందించారు.

## నీటి ఎద్దడికి గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలి



కోదాడ టౌన్ ఏప్రిల్ 15( ప్రజా జ్యోతి): నీటి ఎద్దడి నివారణకు గ్రామాల్లో గ్రామస్థాయి అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేపట్టాలని ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం కోదాడ మండల పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ ఏ ఈ లతో, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామాల్లో మరమ్మతుల గురైన బోర్లు వెంటనే బాగు చేయించాలన్నారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీళ్ళ ను సరఫరా చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీవో రామచంద్రరావు, ఎంపివో పాండురంగన్న యాదవ్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## యరగాని గాంధీ మృతి తీరని లోటు

### జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్



కోదాడ టౌన్ఏప్రిల్ 15 ( ప్రజాజ్యోతి): కోదాడ మండలం గుడిబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యరగాని గాంధీ మృతి గ్రామానికి తీరని లోటు అని సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారంగుల అంజన్న గౌడ్ అన్నారు. సోమవారం గ్రామంలోని వారి స్వగృహం వద్ద గాంధీ దశదినకర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. గ్రామ అభివృద్ధిలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. గ్రామంలో అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేసేవారని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో...

## ప్రకృతి వ్యవసాయంతో భావి తరాలకు ఆరోగ్యం



నడిగూడెం ,ఏప్రిల్ 15, ప్రజాజ్యోతి: ప్రకృతి వ్యవసాయంతో మనతో పాటు భావి తరాలు కూడా ఆరోగ్యంగా ఉంటామని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొలుగూరి గోపయ్య (గోపి ) తెలిపారు. సోమవారం మండలంలో అధికంగా కూరగాయలు సాగు చేస్తున్న రైతులకు ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అయన మాట్లాడారు. ఈ సందర్భంగా నేల ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి రసాయన ఎరువులు ఉపయోగించకుండా పశువుల ఎరువు, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం వాడాలని దీంతో భూసారం పెరుగుతుందన్నారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం అని పంట ఆరోగ్యమే మనుషుల ఆరోగ్యం అన్నారు. అలాగే కూరగాయలలో ఆశించే చీడ పీడల నివారణకు వేప గింజల కాషాయం, నీమస్త్రం, దశ పత్ర కాషాయం పిచికారీ చేస్తే సమర్ధవంతంగా నివారించవచన్నారు. ఈ సహజ సిద్ధ పద్ధతులతో పండించిన పంటలను ఆహారంగా తీసుకుంటే ఎలాంటి రోగాలు రావన్నారు. ఈ కూరగాయలు బయట విక్రయిస్తే అధిక లాభాలు పొందవచన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు సోమగాని వెంకన్న, శ్రీను, కిషోర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## తిరుమలగిరి మండల కేంద్రం మరియు పలు గ్రామాలలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



తిరుమలగిరి ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తిరుమలగిరి మండల కేంద్రం మరియు గ్రామాలలో ఎటువంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా సీఐ రఘువీర్ రెడ్డి, ఎస్సై సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో పారా మిలిటరీ బలగాలతో కవాతు నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయాలని ఓటర్లకు ఎవరైనా ఎటువంటి ఇబ్బందులు కలిగించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు